# అరిష్టాలకు కారణం గ్రహదోషమే

(పి. గిరిరాజు సిద్ధాంతిగారు వ్రాసిన కథనాన్ని ఆంధ్రభూమి, గురువారం 6, నవంబర్ 2005నాడు ప్రచురించిన వ్యాసం యధాతథంగా)

భారతదేశం అను పేరు ధనుర్ రాశికి చెంతుదుంది. ఈ సంవత్సరం మే నెల మధ్యభాగం తరువాత అంటే 24వ తేదీ శని 'కర్కాటక రాశి'లోకి ప్రవేశించింది. దీనివల్ల 'ధనుర్‌రాశి'కి అష్టమ శనిదోషం రెండున్నర సంవత్సరాలు కొనసాగుతుంది. దీనవల్ల ఆకస్మిక ప్రమాదాలు, సామూహిక మరణాలు, మానసిక బాధలు కలుగుతాయి. భారతదేశంలో గ్రహరాజు అయిన 'రవి' అక్టోబరు 17 నుండి నీచస్థానమైన తులారాశిలో ప్రవేశించి పూర్తిగా బలహీనుడయ్యాడు. ఈ రవి బలహీనత వల్ల భూమండలంపై ఆకస్మిక ఉపద్రవాలు, యావత్ ప్రపంచం ప్రకీతి సమతుల్యతను కోల్పోవుట, మానవులతో సహా సమస్త ప్రాణకోటి ఆకస్మిక ఉపద్రవాల ద్వారా మాయమగుట జరుగుతుంది.

రవి నుండి సుక్షణం శక్తిని పొందే చంద్రుడు తగుస్థాయిలో శక్తిని పొందలేకపోవడంవల్ల, సముద్ర జలాలకు చంద్రుడు నుండి ఉపద్రశక్తి రావడంవల్ల సముద్రాలు ఉప్పొంగుట, వాటి సహజస్థితికి భిన్నంగా వ్యవహరించడం జరుగుతుంది. ఈ విధంగా గ్రహరాజు అయిన రవి, భూమికి ఉపగ్రహం అయిన చంద్రుడు ఈ ఏడాది అక్టోబరు 17 నుండి నిర్వీర్యుడయ్యాడు. ఈ స్థితి కారణంగా ప్రకృతి అదుపుతప్పి వ్యవహరిస్తుంది. దాని పర్యవసానమే భయంకరమైన తుఫానులు, భూకంపాలు తదితర వాతావరణ విలయాలు సంభవిస్తున్నాయి. అష్టమ శని దోషము కారణంగా భారతదేశంలో రాబోయే రెండు సంవత్సరాల వరకు ఈ విధమైన ప్రకృతి అరిస్టాలు సంభవించే అవకాశముంది.

'ఏలినాటి శని' అనేది గోచారములోని శనివలన ఏర్పడుతుంది. ఇది ఏడున్నర సంవత్సరాలపాటు తన ప్రభావాన్ని చూపుతుంది. ఈ ఏలినాటి శని ప్రభావం ఏడున్నర సంవత్సరములు కొనసాగుతుంది. ఈ ఏలినాటి శనిదశలోనే ప్రపంచంలో సూపర్‌పవర్ దేశమైన అమెరికాకు అఫ్ఘనిస్థాన్, ఇరాక్ దేశాలతో యుద్ధం సంభవించింది. ఏలినాటి శని అంతర్గతంగా చూపించే ప్రభావాలలో భాగంగానే డబ్ల్యుటిసిపై విమానాల దాడితో వేలాది మంది ప్రాణాలు ఆకస్మికంగా గాలిఓ కలిసిపోవడం వంటి దుర్ఘటనలు చోటు చేసుకున్నాయి. ఈ 'ఏలినాటి శని' తదుపరి 'అష్టమ శనిదోషం' అనే రెండున్న సంవత్సరాలు దోషం మరొకటి కలదు. ప్రస్తుతం అమెరికా దేశమునకు అర్ధ అష్టమ శనిదోషము జరుగుచున్నది. (ఏలినాటి శని దోషాలు ఉంటాయి.) దాని ప్రభావం కారణంగానే అమెరికా సంయుక్త రాష్ట్రాలు ప్రస్తుతం భయంకరమైన తుఫానులను ఎదుర్కొంటున్నాయి.

ప్రస్తుతం అంగారకుడు (కుజగ్రహం) భూమికి అతి సమీపంగా వచ్చియున్నది. దీని ప్రభావం వలన ఆకస్మిక ప్రమాదాలు, రక్తపుటేరులు ఈ భూమిపై ఏర్పడే అవకాశముంది. భూగ్రహం తన చుట్టూ తాను తిరగడంవల్ల భూమిపై 'గాలి' అనేది ఉద్భవిస్తుంది. శని, రవి, చంద్ర, కుజ గ్రహాల తీవ్రస్థితిగతుల ప్రభావం వలన, ఈ భూగ్రహచలనం వలన ఉద్భవిస్తున్న గాలులు, కాస్మిక్ శక్తి విపరీత పరిణామాలను పొందడం వల్ల భూమిపై ప్రకృతి తన సమతుల్యతను కోల్పోతోంది. ఫలితంగా రకరకాల ప్రకృతి విలయాలు సంభవిస్తుంటాయి.

**– పి. గిరిరాజు సిద్ధాంతి**

Click here to get your free novaPDF Lite registration key